క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఆర్డీఓ



ప్రభుత్వ పాఠశాలలో గదులను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటింగ్ కోసం అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు గురువారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ పి.ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఆర్ఐ రాధారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మైనార్టీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండీ రెహనా తెలిపారు. గురువారం ఆమె పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. 2024 -25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో పూర్తిగా, 6, 7, 8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ మైనార్టీ సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది ఎంఈసీ, సీఈసీలలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో జనవరి 18 నుంచి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని లేదా పాఠశాలలో ఆధార్ కార్డు తదితర వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్స్ 7995057973, 8919740088 లను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

మఠంపల్లి : మండలంలోని తుమ్మలతండా గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ టీక్యానాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతివిజయ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వర హన్‌మాన్ ఆలయ కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయ నూతన కమిటీని గురువారం గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నల్లపాటి శ్రీనివాస్, కందిబండ సత్యనారాయణ, కొప్పుల వెంకటనర్సింహారెడ్డి, గౌరవ సలహాదారులుగా కాసర్ల కోటేశ్వరరావు, చింతకాయల ఉపేందర్, అధ్యక్షుడిగా తూముల వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా ఉప్పుల జానకిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంధం అంజయ్య, సహాయ కార్యదర్శులుగా వేట శేఖర్, కుపిరెడ్డి నవీన్‌రెడ్డి, కోశాధికారిగా మరువాడ ఆంజనేయశర్మ (మీసేవ శర్మ), కమిటీ సభ్యులుగా కొమ్ము ఈదారావు, నల్లపాటి నాగేశ్వరరావు, తాటికొండ సురేష్, చింతకాయల నాగరాజు, లేళ్ల లింగయ్య, దాసరి వెంకన్న, శెట్టి గిరి, కోదాటి శ్రీను, సింగిశెట్టి సుధాకర్, చలసాని మాధవరావు, అనంతుల శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుందని, ఈ నెల 21న ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని నూతన అధ్యక్షుడు తూముల వీరస్వామి తెలిపారు.

సమావేశాలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న రామకృష్ణ సేవా సమితి సభ్యులు

హుజూర్‌నగర్ : రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ సమావేశాలను విజయవంతం చేయాలని స్థానిక రామకృష్ణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు గజ్జి ప్రభాకర్, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో జనవరి 20న ఉదయం విద్యార్థుల సదస్సు, సాయంత్రం యువజన సదస్సు ఉంటుందని అన్నారు. 22న ఆదివారం ఉదయం ఉపాధ్యాయ సదస్సు, సాయంత్రం తల్లిదండ్రుల సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులకు ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు వి.నాగేశ్వరరావు, కె.నందయ్య, అనిల్‌కుమార్, ఉపేందర్ రెడ్డి, రాఘవరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

చిలుకూరు : గ్రామాల్లోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు తనకు లిఖితపూర్వకంగా తెలియజేస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్ వన్‌గా, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పార్టీలకతీతంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. గ్రామాల్లో డ్రగ్స్‌కు అలవాటు పడి విద్యార్థులు చెడిపోతున్నారని, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని సమావేశంలో పాల్గొన్న ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లుకు సూచించారు. అనంతరం అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ప్రధానంగా బేతవోలు రోడ్డులోని చెరువు వద్ద రోడ్డు దెబ్బతిన్నదని, అక్కడ వంతెన నిర్మించాలని ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబు, సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నారాయణపురం చెరువు భూమి ఆక్రమణకు గురైతుందని, చెరువు భూమిని కాపాడాలని ఆ గ్రామ సర్పంచ్ తమ్మనబోయిన శంకర్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.



మునగాల : కోదండరామాపురంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



చిలుకూరు : ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అంగన్‌వాడీ సీడీపీఓ, సూపర్‌వైజర్లు, టీచర్లు



కోదాడ : కాంగ్రెస్ రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎంపీపీ ప్రశాంతి, జెడ్పీటీసీ శిరీషలు కోరారు.

ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతిని మండల అంగన్‌వాడీలు ఘనంగా సన్మానించారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం కోదాడ మండలం బాలాజీనగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో అకడమిక్ టీచర్లుగా పనిచేస్తున్న తమను సీఆర్‌టీలుగా చేయాలని ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు. సమావేశానికి ముందుగా మండలంలోని అంతర్గత రహదారులకు బీటీ రెన్యువల్‌పై సమీక్ష నిర్వహించారు. అనంతరం బేతవోలులో మంత్రిప్రగఢ నారాయణరావు ఆర్చీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ శిరీషానాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, పీఆర్ఏఈ లక్ష్మారెడ్డి, సీడీపీఓ విజయలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

మునగాల : మండలంలోని కోదండరామాపురంలో ఉపాధిహామీ పథకం నిధుల నుంచి మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని గురువారం రాత్రి కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకి లక్ష్మారెడ్డి పద్మావతిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, సర్పంచ్ దేవరకొండ రమేష్, ఉపసర్పంచ్ సుంకి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కోటేశ్వరరావు, జానకిరెడ్డి, వీరబాబు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

కలకోవలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే ఎన్.పద్మావతి గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నాయకులు పనస విజయ్, పనస శంకర్, సింహాద్రి, దొంగరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

కోదాడ : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార సీతయ్య, కందుల కోటేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, బుచ్చి పాపయ్య, వెంకటేశ్వర్లు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నాయకులు, కార్యకర్తలు అధైర్యపడకుండా వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుగా సాగాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాను అండగా ఉంటానని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కోదాడ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికార పార్టీ వేధిస్తే సహించబోమని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపించామన్నారు. బీఆర్‌ఎస్‌కు సమర్థవంతమైన నాయకత్వం ఉందని, మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత కవితారెడ్డి, వెంపటి మధు, మెదర లలిత, శీలం సైదులు, అల్వాల వెంకట్, కొమరగిరి గోపాలకృష్ణ, కస్తూరి నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

ముఖ్య నాయకులు దుమ్మా..

ఎన్నికల అనంతరం మొదటిసారి జరిగిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమావేశానికి కోదాడ పట్టణ అధ్యక్షుడితో పాటు పార్టీ ఐదు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు దూరంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. జనవరి 1వ తేదీన వీరంతా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి బొల్లం మల్లయ్యయాదవ్‌తో తాము కలిసి పని చేయలేమని, ఇన్‌చార్జ్ బాధ్యతల నుంచి ఆయనను తప్పించాలని కోరిన విషయం విదితమే. దీనిలో భాగంగానే గురువారం మల్లయ్యయాదవ్ నిర్వహించిన సమావేశానికి వీరంతా దూరంగా ఉన్నట్లు సమాచారం.

జాన్‌పహాడ్ దర్గా ఉర్సుకు రండి





కలెక్టర్ వెంకట్రావ్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దర్గా ముజావర్ జాని

- కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానపత్రికలు అందజేసిన ముజావర్

పాలకవీడు: పాలకవీడు మండలంలో ప్రసిద్ధిగాంచిన జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఈ నెల 25 నుంచి 27 వరకు జరగనుంది. ఈ ఉర్సుకు రావాలని కోరుతూ దర్గా ముజావర్ జానిబాబా గురువారం కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్‌హెగ్డేలకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ఏర్పాట్లు, మౌలిక వసతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నట్లు ముజావర్ తెలిపారు. అదేవిధంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి కూడా ఆహ్వాన పత్రిక అందజేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మేళ్లచెరువు : మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన సంపతి పర్వతాలు కుమారుడు సంపతి శివ (30) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. మృతుడికి వివాహం కాలేదు. మృతుడు సంపతి శివ, తండ్రి మాట వినకుండా ఇష్టం వచ్చినట్లు తిరుగుతుంటాడని, నెల క్రితం ఇంట్లో దాచిన రూ.లక్షన్నర నగదు ఎవరికీ తెలియకుండా తీసినట్లు తెలిసింది. తండ్రి మందలించే క్రమంలో జరిగిన గొడవలో శివకు బలమైన గాయం తగిలి మృతి చెంది ఉండవచ్చని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

దొడ్డ నర్సయ్య స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దాం



కరపత్రం ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : అమరజీవి దొడ్డ నర్సయ్య స్ఫూర్తితో ఉద్యమాలు చేద్దామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమరవరంలో ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దొడ్డ నర్సయ్య 25వ వర్ధంతి కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నర్సయ్య హుజూర్‌నగర్ శాసన సభ్యుడిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని సేవ చేయడంతో పాటు అనేక మంది నిరుపేదలకు భూములు పంచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. శుక్రవారం చిలుకూరులో నిర్వహించనున్న వర్ధంతి సభలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, ఉపేందర్, లక్ష్మయ్య, రాంరెడ్డి, కృష్ణయ్య, సుందరయ్య, వీరస్వామి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేపలసింగారం జీపీ రికార్డులు స్వాధీనం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారం గ్రామ పంచాయతీలో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఈనెల 11న గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చక్కెర వీరారెడ్డి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు కోదాడ డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీరాములు బుధవారం గ్రామ పంచాయతీలో 2019 నుంచి ఇప్పటివరకు జరిగిన అభివృద్ధికి పనుల ఎంబీ రికార్డులు, ఇంటి బిల్లులకు సంబంధించిన ఓచర్లు, రికార్డులను పరిశీలించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై గురువారం డీఎల్‌పీఓను సంప్రదించగా కలెక్టర్ ఆదేశాల మేరకు వేపలసింగారం గ్రామ పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు ఆయన తెలిపారు. పదిరోజుల్లో అన్ని రికార్డులను పరిశీలించి పూర్తిస్థాయి విచారణ చేస్తామన్నారు. అవినీతి అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారులు, సర్పంచ్‌పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, నాయకులు

నడిగూడెం : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందున్నదన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణోతు నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సామినేని శ్రీనివాసరావు, పాఠశాల ప్రత్యేక అధికారి వెంకటరమణ, నాయకులు ఆర్.శైలజ, చిన్నపంగు వెంకటేశ్వర్లు, ఎం.శ్రీకళ, చైతన్య, సరళాదేవి, బత్తిని శ్రీనివాసరావు, మీరాజుద్దీన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని వినతి

గరిడేపల్లి : మండలంలో ఇష్టారాజ్యంగా నడుస్తున్న స్టోన్ క్రషర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ క్రషర్లు, హాట్ మిక్స్ ప్లాంట్లతో గాలి, పొలాలు, నీటి వనరులు కాలుష్యం బారిన పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో జీలకర్ర వీరస్వామి, అమరవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గంగాచారికి నివాళి

నడిగూడెం : మండల కేంద్రంలో గురువారం జూలూరి గంగాచారి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, కొరట్ల శ్రీనివాస్, అనంతుల కృష్ణయ్య, పాతకొట్ల వీరయ్య, లాల్‌భేగ్, దేవరంగుల వీరన్న, షబ్బీర్ భేగ్, పాతకొట్ల రాము, పల్లపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇళ్లలో తనిఖీలపై గ్రామస్తుల నిరసన



తెల్లబండతండాలో వైన్స్ గుమస్తాను నిలదీస్తున్న గ్రామస్తులు

అనంతగిరి : మద్యం సిండికేట్ పేరుతో ఇళ్లలో చొరబడి తనిఖీలు నిర్వహించడంపై మండలంలోని తెల్లబండతండాలో ఓ వైన్స్ గుమస్తాను గురువారం గ్రామస్తులు అడ్డుకుని నిలదీశారు. ఈ సందర్భంగా రోడ్డుపై నిరసన తెలిపారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజలు మద్యాన్ని తమకు నచ్చిన చోట కొనుగోలు చేయడాన్ని మద్యం సిండికేట్ వ్యాపారులు తప్పుబడుతున్నట్లు తెలిపారు. సిండికేట్ అయిన షాపులో ఒక్కో క్వార్టర్ సీసాపై రూ.15 అదనంగా వసూలు చేస్తున్నారని ఆయా మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామానికి ఓ వ్యక్తి గత మూడు రోజుల క్రితం పండుగ సందర్భంగా కోదాడ నుంచి తీసుకువస్తున్న మద్యం సీసాలను మద్యం సిండికేట్ పేరుతో కొందరు వైన్స్ నిర్వాహకులు దౌర్జన్యంగా తీసుకువెళ్లారని చెప్పారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు సైదా తెలిపారు. కార్యక్రమంలో గుగులోతు సైదా, రామ్లా, నాగేశ్వరరావు, ప్రసాద్, దేవ, పావ, మోతి, ద్వాళి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

మునగాల : మండలంలోని నారాయణగూడెంలో గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ గ్రామ కమిటీని అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రామకృష్ణారెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లె రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గరిడేపల్లి నర్సయ్య, కార్యదర్శిగా కొలుకులపల్లి సంజీవరావు, జాయింట్ సెక్రటరీగా దాసరి వీరయ్య, కోశాధికారిగా అన్నెం పెద వీరారెడ్డి, ఈసీ సభ్యులుగా గోపిరెడ్డి ధనమ్మ, కార్యవర్గ సభ్యులుగా పల్లె అక్కమ్మ, అన్నెం పెదలక్ష్మమ్మ, కర్నూరపు వెంకయ్య, అన్నెం చినవీరారెడ్డి, దాసరి కామేశ్వరిలను ఎన్నుకున్నారు.

ఎన్‌టీఆర్ సేవలు చిరస్మరణీయం



కోదాడరూరల్ : ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



హుజూర్‌నగర్ : ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

మునగాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని సామాజిక ఉద్యమకారుడు డా. వేమూరి సత్యనారాయణ అన్నారు. గురువారం నర్సింహాపురంలో మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, బారీ లక్ష్మయ్య, అయినాల వాసు, చినరామయ్య, లక్ష్మయ్య, శ్రీని వాస్, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాల్‌రావు, నాయకులు గాడిపర్తి మోహన్‌రావు, గోపి యాదవ్, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో మార్పు తెచ్చిన నేత ఎన్‌టీఆర్

హుజూర్‌నగర్ : రాజకీయాల్లో, పరిపాలనలో మార్పులు తెచ్చిన నేత మాజీ సీఎం దివంగత ఎన్‌టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో ఎన్‌టీఆర్ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కె.వెంకటేశ్వర్లు, ఎం.సైదులు, రోషపతి, రాములు, ఆళ్ల భాగ్యమ్మ, నాగయ్య, వెంకటేశ్వర్లు, కనక రత్నం పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండలంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీ.రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాపుగల్లులో టీడీపీ రాష్ట్ర సెక్రటరీ నంబూరి సూర్యం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్, మున్సిపాలిటీ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పాండురంగారావు, డాక్టర్ సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో గురువారం టీడీపీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలో గురువారం ఎన్‌టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సాతులూరి గురవయ్య, నాయకులు కొల్లు నర్సయ్య, కొండా సోమయ్య, కొల్లు సత్యనారాయణ, శ్రీమన్‌నారాయణ, శ్రీను, మస్తాన్, భాస్కర్, వీరబాబు, అచ్చయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బలుపునూరి మామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి అభ్యున్నతికి ఎన్‌టీఆర్ కృషి

మోతె : తెలుగుజాతి అభ్యున్నతికి ఎన్‌టీఆర్ కృషి చేశారని టీడీపీ మండల అధ్యక్షుడు దోసపాటి రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మామిళ్లగూడెం, విభళాపురం, అన్నారిగూడెం, నాగయ్యగూడెం గ్రామాల్లో ఎన్‌టీఆర్ 28వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఓరుగంటి ప్రభాకర్‌రావు, గుండు నాగేశ్వరరావు, గుడుపుడి రమణ, సాతులూరి గుర్వయ్య, కొండలు, నాగిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్

గరిడేపల్లి : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. గురువారం మండల ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండు వెంకటేశ్వర్లు, శీతల రోశపతి, కస్తాల కనకరత్నం, గోపి, రాములు, రామారావు, భాస్కర్, సైదులు, నాగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పత్తికి మద్దతు ధర కల్పించాలి

నడిగూడెం : పత్తికి మద్దతు ధర కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని వేణుగోపాలపురంలో నిర్వహించిన ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో రైతులు దళారీలకు తక్కువ ధరకు విక్రయిస్తూ మోసపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి క్వింటాకు మద్దతు ధర రూ.11 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు రేఖ తిరపయ్య, కిన్నెర వెంకన్న, దండా లక్ష్మయ్య, సంపత్ పిచ్చయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ హెల్త్ కేర్ సెంటర్ మెగా హెల్త్ క్యాంపు కోఆర్డినేటర్ శ్రీనివాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేబర్ బీమా కార్డు ఉన్న రోగుల కోసం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. దాదాపు 70 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, టెక్నీషియన్స్ భరత్, ప్రశాంత్, సాయి రసూల్, విజిత్, వెంకటేష్ పాల్గొన్నారు.

దోమల నివారణ చర్యలు చేపట్టాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్ మున్సిపాలిటీ అధికారులను కోరారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల నుంచి అన్ని రకాలుగా పన్నులు వసూలు చేస్తూ రెవెన్యూ సమకూర్చుకుంటున్న అధికారులకు ప్రజాసమస్యలపై పట్టింపు లేదని ఆరోపించారు. డ్రెయినేజీల పూడిక, వార్డుల్లో చెత్తా చెదారం పేరుకుపోతుందన్నారు.

సీసీ డ్రైన్, రోడ్డు పనులు ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 19వ వార్డు శ్రీనగర్ కాలనీలో రూ.4 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ పనులను గురువారం కాంగ్రెస్ నాయకుడు షేక్ సైదా ప్రారంభించారు. అదేవిధంగా 25వ వార్డు సీతారాం నగర్ నుంచి కొత్త బస్టాండ్ వైపు వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులను కౌన్సిలర్ ఆస్మా నసీర్ ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు వల్లపుదాసు కృష్ణ, బాబురావు, నాగుల్ మీరా, మీరాబాషా తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

మేళ్లచెరువు : మండలంలోని కందిబండ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించి ఇళ్ల పట్టాలను అర్హులైన పేదలకు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించి 2023 సంవత్సరం జూలై 20న అధికారుల సమక్షంలో డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పేదలను ఇళ్లు ఖాళీ చేయాలని అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చంద్రయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, రాజు, బాలకృష్ణ, శేషయ్య, గోపయ్య, అంజి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో గత కొన్నేళ్లుగా స్వీపర్‌గా పనిచేస్తున్న వేట లక్ష్మమ్మ(80) ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందింది. దీంతో పలువురు భక్తులు రూ.7,500లు వసూలు చేసి గురువారం ఆలయ ప్రాంగణంలో మృతురాలి కుమారుడు వేట వెంకన్నకు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు బొర్రా కృష్ణమాచార్యులు రూ.రెండువేలు అందజేశారు. వీరస్వామి, అంజయ్య, సర్పంచ్ ఉపేందర్, మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు, ఎల్వీ.ప్రసాద్, నాగేశ్వరరావు, నాగరాజు, జానకిరెడ్డి ఉన్నారు.

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి



అమరవీరుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : అమరవీరుల స్ఫూర్తితో యువకులు ముందుకు కదలాలని పలువురు నాయకులు అన్నారు. చింతలపాలెంలో 1946 డిసెంబర్ 1న నైజాం సైన్యం చేసిన దాడిలో వీరమరణం పొందిన మహిళలు పేరుపంగు బూషమ్మ, పేరుపంగు తిరుపతమ్మ, అలుగుల వీరమ్మ సంస్మరణ సభ గురువారం చింతలపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహత్యం, మాజీ సర్పంచ్ సుందర మల్లేశ్వర్‌రెడ్డి, నాయకులు మోర్తాల నాగిరెడ్డి, షేక్ దస్తగిరి, మోర్తాల వెంకటరెడ్డి, పంతులు జానిమియా, పుల్లయ్య, భూలక్ష్మి, కొండలు, కోటయ్య, భూషణం, శ్రీను, జగదీష్, స్వామి, శ్రీరాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.